### మిర్‌దొడ్డి, చేగుంటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు, దుబ్బాకలో కోర్టు నిర్మాణంపై

## అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే రఘునంధన్‌రావు

దుబ్బాక, ఆగస్టు 6, ప్రభాతవార్త: దుబ్బాక ప్రాంత పూర్తిగా గ్రామీణా ప్రాంతాలు ఉన్నాయని, మధ్యంతర ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి మిర్‌దొడ్డి, చేగుంట మండల కేంద్రాల్లో రెండు డిగ్రీ కళాశాలు మంజూరి కావాలని విద్యాశాఖ మంత్రిని పదే పదే కోరడం జరిగిందన్నారు. ఇట్టి నిర్మాణానికి కావల్సిన స్థలం ఇవ్వడానికి కొంత మంది దాతలు మందుకు రావడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం దయించి రెండు డిగ్రీ కళాశాల మంజూరి చేయాలని విద్యాశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే మరో ముఖ్యమైన అంశం దుబ్బాక మున్సిపల్ పరిధిలో దుబ్బాక నియోజకవర్గానికి సంబందించిన కోర్టు మంజూరి కావడం జరిగిందని, ఒక వ్యక్తి తమ స్వప్రయోనల దృష్ట తిమ్మాపూర్ గ్రామంలో స్థలం ఇస్తామని దుబ్బాక కోర్టుని తిమ్మాపూర్‌కి తరలించే ప్రయత్నం జరుగుతుందని, ఇట్టి చర్యను ఆపి దుబ్బాక పట్టణంలో ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని దుబ్బాక పట్టణంలో కోర్టుని నిర్మించాలని మున్సిపల్ శాఖ మంత్రిని అసెంబ్లీ కోరారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## కళ్లకలక నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ : ఎంపిపి

**శివ్వంపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ప్రజలకు ఎలాంటి అనారోగ్యాలు రాకుండా సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉంచారని, గ్రామాల ప్రజలు ఆందోళనకు గురి కావద్దని మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అన్నారు. గూడూరు గ్రామ పంచాయితీ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు కళ్లకలక మాత్రలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి మంజుల అధ్యక్షత వహించారు. ఎంపీపీ హరికృష్ణ మాట్లాడుతూ విద్య, వైద్య సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రతి రోజూ సమీక్షలు జరుపుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యురాలు సాయిసౌమ్య, స్థానిక సర్పంచి స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్, కొత్తపేట వెంకటేష్‌గౌడ్, భీమనపల్లి మురళి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ నంగునూరు సాధించే కార్యక్రమమే రుతుప్రేమ

### మంత్రి హరీష్‌రావు

**నంగునూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** స్వచ్ఛ నంగునూర్ సాధించే కార్యక్రమమే రుతుప్రేమ.. మన కుటుంబంలోని మహిళా సభ్యుల ఆరోగ్యానికి సాయం..సేవ అందించే కార్యక్రమంగా భావించి అందరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు దిశానిర్దేశం చేశారు. నంగునూర్ మండల ప్రజాప్రతినిధులు,జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, డీపీఓ దేవకిదేవి, పర్యావరణ ప్రేమికురాలు డాక్టర్ శాంతి, మండల, గ్రామ అధికారుల, సిబ్బందితో కలిసి 325 మందితో ఆదివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సిద్దిపేట అర్బన్, రూరల్ మండలాలతో పాటు చిన్నకోదూరు, నారాయణరావుపేట మండలాలలో ఈ కార్య క్రమం పూర్తిచేయడం జరిగిందన్నారు. ఈనెల 7 నుంచి నంగునూర్ మండలంలో రుతుప్రేమ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంద న్నారు. వారం రోజుల్లో కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. రుతుప్రేమ ద్వారా మహిళ ఆరోగ్యం కాపాడటం తో పాటు స్వచ్ఛ గ్రామాన్ని చేసుకోవచ్చునని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ రుతుప్రేమ సొసైటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 8న సూర్యపేట జిల్లా మున్సిపల్ మహిళా కౌన్సిలర్ల బృందం సిద్దిపేటకు వస్తారని సిద్దిపేట స్వచ్ఛబడితో పాటు నంగనూర్ మండలం అక్కెనపల్లి గ్రామంలో జరిగే రుతు ప్రేమ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు



కిషన్‌రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు చిన్న రమేశ్‌గౌడ్, నాగరాజు

**నర్సాపూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** బిజెపి ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమంపై అవగాహన కల్పించడం కోసం ఆదివారం ఆ పార్టీ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు పాపగారి రమేశ్‌గౌడ్, జిల్లా కార్యదర్శి నాగ రాజు హైదరాబాద్‌లోని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వద్దకు వెళ్లడం జరి గింది. వారు కిషన్‌రెడ్డిని కలిసి మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమంపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని ఈ నెల 9 నుండి 15 వరకు నిర్వహిస్తున్నారని ఇందులో భాగంగా నర్సాపూర్‌లో ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు.ఇందులో ప్రజల భాగస్వామ్యంతో రెండు పెద్ద కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పొలాల్లో,గ్రామాల్లో , వ్యక్తిగతంగా పంచ ప్రాణాల ప్రతిజ్ఞ తీసుకొని సెల్ఫీలు దిగి ప్రభుత్వ వైబ్‌సెట్ లో అప్‌లోడ్ చేయాలన్నారు. అంతేగాక ఈనెల 13, 14, 15 తేదీల్లో మూడు రోజుల పాటు హర్ ఘర్ తిరంగా నిర్వహించాలన్న విషయాలనుకిషన్‌రెడ్డి వివరించడం జరిగింది.కార్యక్రమంలో నర్సాపూర్ బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్, జిల్లా కార్యదర్శి నాగరాజులు తదితర బిజెపి నాయకులపాల్గొన్నారు.

## దుబ్బాక పట్టణంలో ఫ్లాగ్ మార్చ్



ఫ్లాగ్ మార్చి నిర్వహిస్తున్న దృశ్యం

**దుబ్బాక, ఆగస్టు 6, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిక్షణలో భాగం గా సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశాలమేరకు దుబ్బాక పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందితో ఫ్లాగ్‌మార్చ్ ఆదివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏదైన శాంతిభద్రతల సమస్యలు, మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీస్‌లకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటి కమాండెంట్ నరేష్ కుమార్, దుబ్బాక సిఐ మున్నురు కృష్ణ, దుబ్బాక ఎస్ఐ గంగరాజు, మిర్‌దొడ్డి ఎస్ఐ నరేష్, భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ ప్రారంభం

**నారాయణఖేడ్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** మద్యం దుకాణాలను నడి పేందుకు ఆయా యజమానులు దరఖాస్తులు చేసుకోవాలని నారాయణ ఖేడ్ ఎక్సైజ్ సీఐ మహేష్ ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం ఆయన మాట్లా డుతూ నారాయణఖేడ్ తాలుకాపరిధిలోని మొత్తం 13 మద్యం దుకాణాలను టెండర్ల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలి పారు. నారాయణఖేడ్ పట్టణంలో 4, నిజాంపేటకు 1 మాసాన్‌పల్లికి 1, సిర్గాపూర్‌కు 1,తడ్కల్‌కు1, కరస్‌గుత్తిలో 1, మనూరులో 1, న్యాల్ కల్ మండ లానికి 2, గంగ్వార్‌చౌరస్తాలో 1 దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. కాగా నూతన మండల కేంద్రమైన నిజాంపేటకు గౌడ్స్‌కు, గంగ్వార్ చౌరాస్త దుఖాణం కొరకు గౌడ్స్‌కు రిజర్వేషన్ కేటా యించడం జరిగిందన్నారు. దరఖాస్తులను ఈనెల 4వ తేది నుంచి ప్రారంభమై ఈ నెల 18వ తేది వరకు పూర్తి చేసిన దరఖాస్తులు సంగా రెడ్డిలోని జిల్లా కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు. పూర్తి చేసిన దర ఖాస్తులను ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో అందజేసి ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంగారెడ్డి పేరున రూ.2 లక్షలు డీడీలు తీసి దరఖాస్తుతో అందజేయాలని ఆయన అన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 21వ తేది సంగారెడ్డిలోని జేఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో డ్రా ద్వారా మద్యం దుకాణాలు కేటాయించడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలని సీఐ. మహేష్ తెలిపారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ మృతి సమాజానికి తీరని లోటు

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి సంతాపం

**నర్సాపూర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ప్రజా యుద్ద నౌక గద్దర్ మరణం సమాజానికి తీరని లోటని కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ తెలంగాణా కోసం ఆయన మాట , పాట ఒక తూట అని ఆయన జీవిత కాలం తెలంగాణ పేద ప్రజల ఉద్యమ చైతన్యం కోసం గజ్జెకట్టి పాటపాడి వారిలో ఉద్యమ స్ఫూర్తిని నింపాడని కొనియాడారు.పేద జనుల కోసం ఆడిపాడి బావజాల వ్యాప్తి చేసిన ప్రజా గాయకుడు గద్దర్(గుమ్మడి విఠల్‌రావు) మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మరణించిన గద్దర్ కుటంభ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఆయ ఆత్మకు శాంతి చేకూరలని ప్రార్థించారు.

# రూ. 25 కోట్లతో రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు శ్రీకారం

### -పాల్గొన్న ఎంపి బిబి పాటిల్, రైల్వే అధికారులు, నాయకులు

**జహీరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** పట్టణంలోని రైల్వేస్టేషన్‌ను అమృత్ భారత్ కార్య క్రమంలో భాగంగా 25 కోట్ల రూపాయలతో చేపట్టే ఆధునిక కార్యక్రమం శంకుస్థాపన కార్యక్రమం ఆది వారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపి బిబి పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు 25 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని, ప్రధాన మంత్రి నరేంద్ర మోది వర్చువల్ పద్దతిలో పనులకు శంకుస్థాపనలు చేశారన్నారు. రైల్వే ప్రయాణీకులకు స్టేషన్‌లో అన్ని హంగులతో సౌకర్యాలు (లిఫ్టు, ఎక్సెలేటర్, వైఫై కనెక్షన్, గార్డెనింగ్, పేయింటింగ్, కళా ఖండాలు తదితర) కల్పిస్తారన్నారు. జహీరాబాద్ పార్ల మెంట్ పరిధిలోని జహీరాబాద్, కామారెడ్డి రైల్వే స్టేషన్‌లను అమృత్ భారత్ కార్యక్రమంలో ఎంపిక చేశారన్నారు. జహీరాబాద్ రైల్వే లైన్‌లో డబుల్ లైన్ ఏర్పాటుకు, బుల్లెట్ ట్రైన్‌లు నడపాలని కేంద్ర రైల్వే మంత్రికి వినతిపత్రం అందచేశామన్నారు. కార్యక్రమం లో జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, డిఆర్‌సిసి మెంబర్ షేఖ్ ఫరీద్, డి కాశీనాథ్, బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్, బిజెపి నాయకులు యం జైపాల్‌రెడ్డి, బిఆర్‌ఎస్‌నాయకులు వై.నరోత్తం, రామ రవికిరణ్, రాములు నేత, రామచందర్ రాజనర్సింహ, చింతల్ ఘట్ సుధీర్‌కుమార్, నౌబాద్ జగన్, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సికింద్రాబాద్ రైల్వే డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఢిల్లీ లో ప్రధానమంత్రి నరేంద్ర మోది చేసిన శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వీడియో డిస్ప్లేలో తిలకించారు. ఈ సందర్బంగా విద్యార్థులు నిర్వ హించిన సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టు కున్నాయి.



అమృత్ భారత్ రైల్వే స్టేషన్ ఆధునిక పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపి బిబి పాటిల్



మాట్లాడుతున్న సావుల ఆదిత్య

## మహిళా హాస్టల్‌కు వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలి

### -ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిత్య

హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త : హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో నిర్మించిన గిరిజన మహిళా హాస్టల్‌కు వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య డిమాండ్ చేశారు.ఆదివారం రోజున హాస్టల్‌ను సందర్శించిన ఆయన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కేటీఆర్ మే 5వ తేదీన కనీసం హాస్టల్‌ను సందర్శించకుండా ఇండోర్ స్టేడియంలో శిలాఫలకాన్ని ప్రారంభించారని ప్రారంభించిన ఈ హాస్టల్‌లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.రాత్రి అయితే తాగుబోతులు వచ్చే ప్రమాదం ఉందని,గేటు వేసుకుందామంటే కనీసం ప్రహరి లేని హాస్టల్‌ను ఎందుకు నడిపిస్తున్నారని ప్రశ్నించారు.ఈ విషయంపై స్థానిక నాయకులు వెంటనే స్పందించి హాస్టల్ ప్రహరి గోడ నిర్మాణం పూర్తయ్యే వరకు వేరే చోటికి తరలించి హాస్టల్‌కు ప్రహరితో పాటు గేటు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్,రోహిత,చరణ్,మణిదీప్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక కోర్టు దుబ్బాకలోనే కొనసాగుతుంది : ఎంపి

**దుబ్బాక, ఆగస్టు 6, ప్రభాతవార్త:** దుబ్బాక కోర్టు దుబ్బాకలోనే కొనసాగు తుందని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఎంపి క్యాంప్ కార్యాలయంలో ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిని అక్బర్‌పేట మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రవి, పట్టాణాధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్, న్యాయవాది బాబురావు, పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, కౌన్సిలర్ ఆస యాదగిరి, పల్లె రామస్వామి గౌడ్, నాయకులు శ్రీనివాస్, గన్నె భూంరెడ్డి, రోట్టె రాజమౌళి పంతులు, కొత్త కిషన్ రెడ్డి, చింతల కృష్ణ, పండ్ల రాములు, దమ్మగౌని ప్రశాంత్ గౌడ్‌లు మర్యాధపూర్వకంగా కలసి దుబ్బాక పట్టణంలో దుబ్బాక కోర్టును కొనసాగించాలని వినతి పత్రాన్ని అందించగా వెంటనే స్పందిన ఎంపి ప్రభాకర్ రెడ్డి సంబందిత మంత్రితో చరవాణీలో మాట్లాడారు. దుబ్బాక కోర్టు దుబ్బాకలోనే కొనసాగుతుందని దుబ్బాక ప్రజలకు హామీ ఇచ్చారు. దుబ్బాక కోర్టు సమస్యను సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకు పోయి సమస్య పరిష్కంచి నూతన భవనానికి కృషి చేస్తానన్నారు.



ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందిస్తున్న దృశ్యం



బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

## బిటి రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ

**సిద్దిపేట రూరల్(చిన్నకోదూరు), ఆగస్టు 6, ప్రభాతవార్త :** బీటీ రోడ్ల నిర్మా ణంతో ప్రజలకు, రైతులకు,ప్రయాణీకులకు ఇబ్బందులు తొలుగుతాయని సిద్ది పేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ అన్నారు. చిన్నకోదూరు మండల పరిధిలోని చంద్లాపూర్, గంగాపూరం గ్రామాల్లోని బీటీ రోడ్ల నిర్మాణాలకు ఆది వారం భూమి పూజచేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లా డుతూ మంత్రి హరీష్‌రావు సహకారంతో బీటీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మం జూరు చేయడం జరిగిందన్నారు. నిర్మాణ పనుల త్వరగా పూర్తి వినియోగంలోకి తేవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కూర మాణిక్యరెడ్డి, కొండం వనితరవీందర్‌రెడ్డి, కాముని శ్రీనివాస్, కనకరాజు, పాపయ్య, వెంకటరెడ్డి, చంద్రకళరవి, దుర్గారెడ్డి, లక్ష్మీయాదవరెడ్డి, చంద్ర మౌళిగౌడ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట : మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్(చిన్నకోదూరు), అగస్టు 6, ప్రభాతవార్త :** ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని..పేదలకు అత్యాధునిక వైద్య సేవలు అందించ డం కోసం సిఎం కెసిఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. చిన్నకోదూరు మండల పరిధి లోని చంద్లాపూర్ సమీపంలో గల రంగనాయకసాగర్ వద్ద అదివారం అత్యవసర వైద్య సేవల కోసం నూతన అంబులెన్స్ వాహనాలను జిల్లా పరిషత్ చైర్మన్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. పేదలకు స్పెషాలిటి సేవలు చేరువ చేయాలని సిఎం కెసిఆర్ నిర్ణయించి జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారని తెలిపారు. గత ప్రభుత్వాలు ప్రజారోగ్యాన్ని పట్టించుకోలేదన్నారు. జిల్లాలో 16 వాహనాలు 108 ద్వారా సేవలు అందిస్తున్నాయన్నారు. జిల్లాలో మొత్తం 29 వాహనాల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపిలు మాణిక్యరెడ్డి, బాలకృష్ణ, బిఆర్‌ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నూతన అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు



గద్దర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్‌నేతలు

## ప్రజా గాయకుడు గద్దర్ మృతిపట్ల పలువురి సంతాపం

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ప్రజా గాయకుడు ఉద్య మంలో తనదైన పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచిన గాయకుడు గద్దర్ మృతి చెందడం తీరని లోటు అని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, సిద్దిపే పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అదివారం అచన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రజా గాయ కుడిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవశ్యకతన పాటల రూపంలో వినిపిం చారని తెలిపారు. గతంలో అయనపై బుల్లెట్ల వర్షం కురిపించిన భయ పడకుండా ప్రజా ఉద్యమంలోనే కొనసాగారని తెలిపారు. గద్దర్ పాడిన పాటలు ఎప్పటికి మరువలేమన్నారు. గద్దర్ మృతి చెందడం బాధకర మన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షణ సంతాపం తెలియజేయడం జరిగింద న్నారు. చివరి శ్వాసవరకు ప్రజా సమస్యలపై పోరాటం చేశారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్‌వీర్, గయా జుద్దీన్, బైరీ సాయి, అనిల్, నవాజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాయుద్ధనౌక గద్దర్...**

**హుస్నాబాద్, ఆగస్టు 6,ప్రభాతవార్త :** బండెనకబండికట్టి ఏ బండ్లో పోతవు కొడుకో జరపైలం కొడుకో అంటూ గానంతో గళమెత్తిన ప్రజా యుద్దనౌక గద్దర్ ప్రజాుద్యమాల్లో అందులో తెలంగాణ పోరుకు బాస గటా నిలిచి ఊపూరూలూదిన గుమ్మడి విఠల్‌రావుకు హుస్నాబాద్ ప్రాంత ఉద్యమాలతో ఎంత అనుబంధం ఉంది.హుస్నాబాద్ పట్టణంలో అక్టోబర్ 1991 25న ఆవిష్కరించిన గద్దర్ విప్లవకవి వరవరరావుతో కలిసి వేదికను పంచుకున్న గద్దర్ తెలంగాణ ప్రజాఫ్రంట్ నెలకొల్పి మొదటి అధ్యక్షునిగా వ్యవహరించారు.గద్దర్‌కు హుస్నాబాద్‌తో అవినావభావ సంబంధముందని తెలంగాణ ప్రజాఫ్రంట్‌లో సభ్యునిగా పనిచేసిన మేకల వీరన్నయాదవ్ మృతి సమాజానికి తీరనిలోటని సంతాపం ప్రకటించారు. ఇదే తరహాలో సిపిఐ రాష్ట్ర కమిటిసభ్యులు గడిపె మల్లేష్ సైత ం తమ ప్రగాడ సానుభూతిని తెలిపారు.

**మిరుదొడ్డిలో...**

**మిరుదొడ్డి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ప్రజా యుద్ద నౌక గద్దర్ అకాల మరణం జీర్ణించుకోలేనిదని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. అయన అదివారం మాట్లాడుతూ గద్దర్ మరణ వార్త విని షాక్ గురైనమని ఢిల్లీ ఎర్రకోట సాక్షిగా గద్దన్నకు డిబిఎఫ్ నివా ళులర్పించిదన్నారు. మెతుకు సీమలో దళిత కుటుంబంలో పుట్టి తన అట పాటలతో ప్రపంచ గుర్తింపు సాధించారని తెలిపారు. అ ంబేద్కర్ వాదిగా పుట్టి ఇంజనీరింగ్ చదివి విప్లవోద్యమ సాంస్కృతిక సైనికుడిగా మారి కొట్ల మందిని చైతన్యం చేశాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించాడని తెలిపారు.

**మండలంలో...**

తన అట పాటలతో పేదల పక్షాన పోరాటం చేసిన ఉద్యమ వీరుడు గద్దర్ మృతి పట్ల అత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి సంతాపం వ్యక్తం చేశారు. గద్దర్ మృతితో తెలంగాణలో ప్రజా గొంతుక మూగబోయిందని మిరుదొడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల రాజేశం అన్నారు. అనేక విప్లవ ఉద్యమాలకు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను చైతన్యం చేసిన మహనీయుడని సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి, మండల సిఐటీయు నాయకులు మద్దెల అంజయ్య తెలిపారు.

## గద్దర్ మృతి బాధాకరం : ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, ఆగస్టు6 ప్రభాతవార్త:** ఉద్యమ కెరటం, ప్రజా యుద్దనౌక గద్దర్ మృతి చెందడం చాలా బాధాకరమని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గద్దర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.తెలంగాణ ఉద్యమంలో గద్దర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఉద్యమ సమయంలో అనేక వేదికలపై ఆయన రాసి ఆలపించిన గేయాలు ప్రజలను చైతన్యం చేశాయని చెప్పారు. అమ్మా తెలంగాణమా, పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా పాటలు ఎంతో ప్రాచుర్యం పొందాయని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల విప్లవ స్ఫూర్తి గద్దర్ అని పేర్కొన్నారు. సామాజిక న్యాయ ప్రవక్తల మాటలు, భావాలు, జీవితాలు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూ జీవించి ఉంటాయని అన్నారు.

## గద్దర్‌కు నివాళులర్పించిన నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రజా గాయకుడు గద్దర్ మరణం తెలంగాణకు తీరని లోటని డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గద్దర్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఉద్యమాల్లో ప్రజలు పాల్గొనేలా చైతన్య వంతులను చేసేం దుకు తన పాటలను ఉపయోగించే వారిని గుర్తు చేశారు. ప్రత్యేక తెలం గాణ సాధనలో గద్దర్ పాటిల్ పాటలు, చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జార్జ్, ఉపాధ్యక్షులు అనంత్ కిషన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కూన సంతోష్, మాజీ కౌన్సిలర్ కసిని రాజు, రాజంపేట శ్రీను, ఇంతియాజ్ పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి పట్ల తీవ్ర సంతాపం

**కొల్చారం, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆదివారం ఆకస్మికంగా మరణించడం పట్ల టీపీటీఎఫ్ మెదక్ జిల్లా కమిటీ తీవ్ర సంతా పం వ్యక్తం చేస్తుందని మెదక్‌జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంగయ్య, వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్‌రెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాదగిరి, ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్‌రెడ్డిలు ఒక ప్రకటన లో తెలిపారు. వారి మరణం ఉద్యమాలకు తీవ్ర నష్టమని వారు అన్నారు. కామ్రేడ్ గద్దరు 2006 సంవత్సరంలో తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలకు చైతన్యపరచడానికి మెదక్ ప్రాంతంలో తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య పేరు మీద నాటి ఏపీటీఎఫ్‌తో కలిసి రెండు రోజుల పాటు సభలు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి మెదక్ ప్రాంత ప్రజలను చైతన్యపరిచారన్నారు. వారి మరణం పేద, బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర నష్టమని అన్నారు. తెలంగాణ ఉద్యమం, నాటి కారంచేడు, చండూరు మరణ హోమంపై వారు నిర్వహించిన ఉద్యమం మరువలేనిదన్నారు. వారి మృతి దళిత, గిరిజన, సామాజియ ఉద్యమాలకు తీవ్ర నష్టమని అన్నారు.

## రాలిన ఉద్యమ కెరటం

**పాపన్నపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

బుల్లెట్‌తో కాదు బ్యాలెట్‌తోనే ప్రజాస్వామ్యం నిర్మిచవచ్చని తన గాత్రంతో ప్రజలను చైతన్యవంతులను చేసిన ప్రజా గాయకుడు గద్దర్ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందడం బాధకరమని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉద్యమ సమయాల్లో ప్రజలను పాటలు పాడుతూ చైతన్యవంతులను చేసిన ఘనత గద్దర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర కీలకమన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం తన పాటలతో ప్రజలను చైతన్య వంతులను చేసి ఉద్యమాల్లో పాల్గొనేలా చేశారని కొనియాడారు.

# అహ్లాదకర వాతావరణంలో హాఫ్ మారథాన్ రన్

### తరలివచ్చిన వేలాది మంది రన్నర్లు
### పరుగుల సందడిగా మారిన సిద్దిపేట

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆరోగ్య, స్వచ్ఛ సిద్దిపేటలో భాగంగా ఆరోగ్య పరి రక్షణపై అవగాహన కల్పించడానికి సీపీ శ్వేత, సిద్ది పేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన హాఫ్ మారథాన్ రన్ కార్యక్రమం అహ్లాద కరమైన వాతావరణంలో సాగింది. దీంతో సిద్దిపేట ఒక్కసారి పరుగుల సందడిగా మారింది. హాఫ్ మార థాన్ రన్‌లో భాగంగా 5కె రన్‌లో 3100 మంది, 10కె రన్‌లో 550 మంది, 21కె రన్‌లో 350 మంది ఉత్సహంగా పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర ఆర్థిక, అరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు హాఫ్ మారథాన్ రన్ జెండా ఊపి ప్రారంభించారు. 21 కిలో మీటర్ల రన్‌లో పాల్గొన రన్నర్లు డిగ్రీ కళాశాల మైదానం నుంచి విక్టరీ టాకీస్ చౌరస్తామీదుగా పాత బస్టాండు కరీంనగర్ రోడ్డు, వేములవాడ కమాన్‌మీదుగా రంగ నాయక సాగర్ రిజర్వాయర్ వరకు పరుగు తీశారు. అలాగే రంగనాయక సాగర్ వద్ద 5కె, 10కె రన్ నిర్వహించారు. హాఫ్ మారథాన్ రన్‌లో పాల్గొన్న రన్నర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీపీ శ్వేత ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. రంగనాయక సాగర్‌వద్ద ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సికింద్రా బాద్ నుంచి రంగనాయకసాగర్ వరకు రన్ చేసిన జిల్లా వాసి తాడూరి శ్రీకాంత్, సైక్లింగ్ చేసిన డాక్టర్ నాగలక్ష్మిలు సిద్దిపేట హాఫ్ మారథాన్ రన్‌కు అంబా సిడర్స్‌గా నిలువడంతో మంత్రి హరీష్‌రావు సత్కారం చేసి జ్ఞాపికలను అందజేశారు.



విజేతలకు నగదు పురస్కారం అందిస్తున్న మంత్రి హరీష్‌రావు, సీపీ శ్వేత

**హాఫ్ మారథాన్‌లో విజేతలు వీరే**

సిద్దిపేటలో ఆదివారం నిర్వహించిన హాఫ్ మార థాన్ రన్‌లో గెలుపొందిన విజేతలు వీరే. 21కె రన్ లో మహిళా విభాగంలో ఉమ సూర్యాపేట ప్రథమ బహుమతి రూ.50 వేలు, మల్లిక నల్గొండ ద్వితీయ రూ.25 వేలు, తృతీయ వడ్డె నవ్య రూ.10 వేలు గెలుపొందారు. పురుషుల విభాగంలో రమేష్‌చంద్ర రమావత్ నాగర్ కర్నూల్ ప్రథమ రూ. 50 వేలు, మోతి చౌదవరి ఉత్తరప్రదేశ్ ద్వితీయ రూ.25 వేలు, గేయో అంటోని నాగర్ కర్నూల్ తృతీయ బహుమతి రూ.10 వేలు గెలుపొందారు. 10కె రన్‌లో మహిళ విభాగంలో స్వప్న కడావత్ నాగర్ కర్నూల్ ప్రథమ రూ.25 వేలు, కావ్య మంచిర్యాల ద్వితీయ రూ.15 వేలు, గగన హైదారాబాద్ తృతీయ రూ.10 వేలు గెలుచుకున్నారు. పురుషుల విభాగంలో సునీల్‌కుమార్ మహారాష్ట్ర ప్రథమ రూ.25 వేలు, మనీష్ రాజపుత్ర మహారాష్ట్ర ద్వితీయ రూ.15 వేలు, మహేష్ నల్గొండ తృతీయ రూ.10 వేలు గెలుచుకున్నారు. 5కె రన్ మహిళా విభాగంలో విశాలాక్షి హైదారాబాద్ ప్రథమ రూ.15 వేలు, కృష్ణకుమారి బీదర్ ద్వితీయ రూ.10 వేలు, అర్ కీర్తిన నల్గొండ తృతీయ రూ.5 వేలు, పురుషుల విభాగంలో అఖిల్ ప్రథమ రూ.15 వేలు, రాంరెడ్డి ద్వితీయ రూ.10 వేలు, తిలక్ తృతీయ రూ.5 వేలు గెలుపొందారు. విజేలతకు నగదు పురస్కారం మంత్రి హరీష్‌రావు, సీపీ శ్వేత చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సీపీ శ్వేత, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ఎంపిపిలు మాణిక్యరెడ్డి, బాల కృష్ణ, బిఅర్‌ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, రాజనర్సు, సాయిరాం, కాముని శ్రీనివాస్, సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాపురెడ్డి, పర్యావరణ ప్రేమికురాలు డాక్టర్ శాంతి పాల్గొన్నారు.

## వృద్ధులైన తల్లిదండ్రులను విస్మరిస్తే సమాజం క్షమించదు



నిరుపేదలకు ఉచితంగా నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యుడు నరసింహులు

సైఫాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త: ఉద్యోగాలు, ఇతర రంగాలలో స్థిరపడిన వారు వృద్ధులైన తమ తల్లిదండ్రులను విస్మరిస్తే సమాజం క్షమించదని లయన్స్ క్లబ్ సభ్యుడు పి.నరసింహులు హెచ్చరించారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలకు గురై పిల్లలను పెంచి పోషించి మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దుతున్నారని, వారికి అండగా ప్రేమగా చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపైన ఉందన్నారు. శ్రీకర సత్య సేవా సహకార సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడిక్కడ నిరుపేద వృద్ధులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నేటి యువతరం తల్లిదండ్రులపై చూపిస్తున్న ప్రేమానురాగాలు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా రోజు రోజుకు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రిక జీవితం, సెల్‌ఫోన్‌తో మనుషుల మధ్య సంబంధ బాంధవ్యాలు దెబ్బతింటున్నాయని విచారం వ్యక్తం చేశారు. పిల్లలు తల్లిదండ్రులతో కొంతసేపు గడుపుతూ వారికి సంతోషాన్ని అందించాలని సూచించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళీ దేవాలయంలో భవిష్యవాణి వినిపించే మాతంగి స్వర్ణలత మాట్లాడుతూ సమాజంలోని వృద్ధులందరూ మహంకాళీ అమ్మవారి దయతో చల్లగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ, సభ్యుడు మనిగండ్ల శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్

**కార్మికనేత, నాయిని నరసింహారెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరెడ్డి**



ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వి.శ్రీనివాసరెడ్డి తదితరులు

ధర్మారావ్, ఆగస్టు 6, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్మికనేత, నాయిని నరసింహారెడ్డి ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ముషీరాబాద్ డివిజన్‌లోని బాపూజీనగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో ఆయన ఆశయాల సాధనకై మన తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ యువనేత కార్తీకయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భిక్షపతి యాదవ్, నేత శ్రీనివాస్, రేషం మల్లేష్, బుజ్జి వెంకటేశ్వర్‌రావు, సిరిగిరి శ్యాం, సిరిగిరి కిరణ్, ప్రభాకర్, కల్పన, రేఖ, సాలమ్మ, సత్యనారాయణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బన్సీలాల్‌పేట్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



బోనాల ఉత్సవాలలో అమ్మవారి దర్శనం చేసుకుంటున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, ఆగస్టు 6 (ప్రభాతవార్త): తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం బోనాల ఉత్సవాల సందర్భంగా బన్సీలాల్ పేట్ డివిజన్‌లోని బండ మైసమ్మనగర్ డీక్యాస్ వడిహౌస్, జయ ప్రకాష్‌నగర్, మేకలమండి, గొల్ల కొమురయ్య కాలనీ, రైల్‌కార్నర్ తదితర ప్రాంతాల్లోని ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయాల అభివృద్ధి నిర్వాహకులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ బోనాల సందర్భంగా వచ్చే లక్షలాది మంది భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత బోనాల ఉత్సవాల విశిష్టత మరింత పెరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు, నేతలు ప్రేమ్, రమణ, కృష్ణ, నర్సింగ్, శ్రీనివాస్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాలైన భద్రాచలం పరిసరాల్లో ఫ్లడ్ రిలీఫ్ సెంటర్లు నిర్మిస్తాం

**రోటరీ క్లబ్ గవర్నర్ శంకరరెడ్డి**



సమావేశంలో పాల్గొన్న రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్, ప్రతినిధులు

బేగంపేట ఆగస్టు 6,ప్రభాతవార్త : ఇటీవల కాలంలో వరదలతో తెలంగాణా లోని అనేక ప్రాంతాల్లో ప్రజలు నిరాశ్రయులు కావడంతో పాటు చాలా ఇబ్బందులు పడ్డారని, రానున్న రోజుల్లో వారు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వరద ముంపు ప్రాంతాలైన భద్రాచలం పరిసరాల్లో ఫ్లడ్ రిలీఫ్ సెంటర్లు నిర్మించనున్నట్లు రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ శంకరరెడ్డి తెలియజేసారు.ఆదివారం రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని బెల్సన్ తాజ్ హోటల్‌లో రోటరీ క్లబ్ అభ్యుదయ్ 3వ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులతో పాటు వివిధ పదవులకు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ ప్రతినిధులు తమ వ్యాపారాలు, ఉద్యోగాల్లో బిజీగా ఉన్నప్పటికీ తమలోని సేవాగుణంతో నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు.పేదలు అట్టడుగు వర్గాలు అవసరం ఉన్న వారికి ఎలాంటి ప్రతి ఫలం ఆశించకుండా చేసేది నిజమైన సేవ అని ఆయన అన్నారు.వరద సమయాల్లో వీటిని రిలీఫ్ సెంటర్లు గా వాడుకోవచ్చని మిగిలిన సమయంలో కమ్యూనిటీ హాల్సులాగా వాడుకోవచ్చని ఆయన తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డీజీఈ శరత్‌చౌదరి,డీజీఎస్ రాంప్రసాద్,అసిస్టెంట్ గవర్నర్ మల్లిఖార్జున్ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## నవ్యకవితా పితామహుడు రాయప్రోలు సుబ్బారావు



ప్రముఖ కవి రాయప్రోలు సుబ్బారావు చిత్రపటానికి నివాళులు అర్పించి ప్రసంగిస్తున్న సీబీఐ కోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతి శర్మ

చిక్కడపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త: నవ్య కవితా పితామహుడు రాయప్రోలు సుబ్బారావు అని సీబీఐ కోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతి శర్మ అన్నారు. శతాబ్దిపూర్వమహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా సుప్రసిద్ధ సాహితీవేత్త రాయప్రోలు సుబ్బారావు సంస్మరణ సమావేశం త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో ఆదివారం కళాసుబ్బారావు కళావేదికలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా జస్టిస్ నాగమారుతిశర్మ హాజరై రాయప్రోలు సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. విశ్రాంతన్యాయమూర్తి జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జస్టిస్ నాగమారుతి శర్మ మాట్లాడుతూ తెలుగులో భావ కవిత్వానికి ఆద్యుడు అని, ఆయన 1913లో రాసిన 'తృణకంకణముతో తెలుగు' కవిత్వంలో నూతన శకము ఆరంభమైందని అంటారని, ఇందులో ఆయన అమలిన శృంగార తత్వాన్ని ఆవిష్కరించారన్నారు. ప్రేమక పెళ్లికి దారితీయని యువతీ యువకులకు స్నేహితులుగా మిగిలిపోవడానికి నిర్ణయించుకున్న ఇతివృత్తంలో ఖండకావ్యప్రక్రియకు అంకురార్పణ చేశారన్నారు. తెలుగు, సంస్కృత భాషా పటిమను ఆయన వీడలేదన్నారు.

## యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

**యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఐలబోయిన రమేష్ యాదవ్**



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్ యాదవ్, లక్ష్మణ్‌యాదవ్

హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త: అఖిలభారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని అఖిలభారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు అయిలబోయిన రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో యాదవమహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్‌యాదవ్ తదితరులతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిలభారత యాదవ మహాసభ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ నాయకుల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాగే కులగణన చేపట్టాలని పాట్నా హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల రాజేందర్‌యాదవ్, బాలమల్లేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

### దోమలు వ్యాప్తి చెందకుండ ప్రజలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మైలార్‌దేవ్‌పల్లి,ఆగస్టు 6 ప్రభాతవార్త : దోమలు వ్యాప్తి చెందకుండ ప్రజలు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.ఇంటి పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని ఆయన ఆదివారం జిహెచ్ఎంసి ఎంట్రొమాలజీ ఎస్ఇ నామాల శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు.దోమలు నివారణకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని, ప్రతీ ఒక్కరూ పూల కుండీలు,ఎయిర్ కూలర్లు,కుండలలో నీరు నిల్వ లేకుండ పరిశుభ్రం చేసుకోవాలని కోరారు.మీ ఆరోగ్యం మీ చేతుల్లో ఉందని,ప్రజలు తప్పకుండ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంట్రోమాలజీ సూపర్‌వైజర్ జె.విశాల్,ఎస్.ప్రభాకర్, జి.శ్రీనివాస్,జనార్ధన్‌లు పాల్గొన్నారు.

### ఆత్మరక్షణకు టైక్వాండో ఎంతో ఉపకరిస్తుంది

చిక్కడపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు టైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్‌ను నేర్చుకుంటే ఆత్మరక్షణకు ఎంతో ఉపకరిస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత ముఠాజైసింహ అన్నారు. ఆదివారం గాంధీనగర్‌లోని జిహెచ్ఎంసి ప్లేగ్రౌండ్ లోని తెలంగాణ అసోసియేషన్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ టైక్వాండో మార్షల్ ఆర్ట్స్, మార్షల్ మాస్టర్ బి.కృష్ణ ఆధ్వర్యంలో బెల్ట్, గ్రీటింగ్స్, బ్లాక్‌బెల్ట్, సర్టిఫికేట్ల ప్రదానోత్సవ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా జైసింహ హాజరై సర్టిఫికేట్లను ప్రదానంచేసి ప్రసంగించారు. కార్యక్రమంలో హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కార్యదర్శి సుబ్రమ్మణ్యం, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాహఅజ ఆలీ ఖాన్,, మాస్టర్ బి.కృష్ణ కోచ్‌లు మనీష్, కార్తీక్, స్వామి, జాన్సన్, రాగిణి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు. చదువుతో పాటు ఇటువంటి క్రీడల పట్ల యువతీ యువకులు దృష్టిని సారిస్తే మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. మహిళలు కూడా శిక్షణ పొందితే ఆత్మరక్షణకు ఎంతో ఉపకరిస్తుందన్నారు.

### ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : జక్కుల మహేశ్వర్ రెడ్డి



1వ వార్డు జయ నగర్‌లో జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్,ఆగస్టు 6 ప్రభాతవార్త: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ ఆశయాలను ప్రతి ఒక్కరు నస్ఫూర్తిగా తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రొఫెసర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం 1వ వార్డు జయనగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### శంకర్‌నగర్ చౌరస్తాలో జయశంకర్ జయంతి

యూసుఫ్‌గూడ, ఆగస్టు 6, ప్రభాతవార్త : ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా రహ్మత్ నగర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మ శంకర్ నగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ షేరా ఆలం, విజేష్, మహ్మద్ అహ్మద్, మహ్మద్ కలీమ్,వేణు, కిషోర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ నాయకుడు శ్రీగణేష్ జన్మదిన వేడుకలు

**అభినందనలు తెలియజేసిన పలువురు కంటోన్మెంట్ నేతలు**



శ్రీగణేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న మన్నె క్రిషాంక్

బేగంపేట ఆగస్టు 6,ప్రభాతవార్త : కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకుడు శ్రీగణేష్ జన్మదిన వేడుకలు కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని రాయల్ లీ ప్యాలెస్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నేతలు,పలు కాలనీలు,బస్తీ వాసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని శ్రీగణేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బేవరేజెస్ కార్పోరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేష్,టీఎస్ఎండీసీ ఛైర్మన్ మన్నె క్రిషాంక్,కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెశిడెంట్లు జక్కుల మహేశ్వరరెడ్డి,సదాకేశవరెడ్డి,మాజీ బోర్డు సభ్యులు నళినీకిరణ్, శ్యాంకుమార్, లోకనాథం,బీఆర్ఎస్ నాయకులు సాయికిరణ్ లతో పాటు పలువురు ప్రజాసంఘాల నాయకులు, వ్యాపార వర్గాలకు చెందిన వారు,పలు కాలనీలు,బస్తీల వాసులు శ్రీగణేష్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పలువురు భారీ పూలమాలలతో ఆయనను ఘనంగా సత్కరించారు.

## పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్‌ల బిల్లు ప్రవేశపెట్టేంతవరకు పోరాటం

**రాష్ట్ర బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బర్ల మణి మంజరి**

చిక్కడపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త: పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్‌ల బిల్లు ప్రవేశపెట్టేంతవరకు పోరాటాన్ని ఆపే ప్రసక్తేలేదని రాష్ట్ర బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బర్ల మణి మంజరి పేర్కొన్నారు. బిల్లులను ప్రవేశపెట్టడంతో పాటు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్‌లు కల్పించాలన్నారు. ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న బీసీ సమస్యలను పరిష్కరించాలన్నారు. జనాబాలో దామాషా ప్రకారంగా బీసీలు ఎంతమంది వరకు అంత వాటా రావాల్సిందేనని అన్నారు. జాతీయ ఓబీసీ సమావేశాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మణిమంజరి పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు స్వర్ణగౌడ్, కోశాధికారి తారకేశ్వరి, కార్యదర్శి సమతా యాదవ్, గౌతమి, లలితతో పాటు ఇతర మహిళా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. 75 ఏళ్ళ స్వాతంత్ర్య పాలనలో 60శాతం ఉన్న బీసీలకు 15శాతం ప్రాతినిధ్యం కూడా ప్రభుత్వాలు కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు.

## ఉర్దూ భాషాభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం



ఉర్దూ మీడియం ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రధానం చేస్తున్న దృశ్యం

చార్మినార్,ఆగస్టు 6 ప్రభాతవార్త : ఉర్దూ భాషాభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని రాష్ట్ర ఉర్దూ అకాడమీ అధ్యక్షులు మహ్మద్ ఖాజా ముజీబుద్దీన్ అన్నారు. పాతబస్తీ కిల్వత్‌లోని ఉర్దూ మస్కాన్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో పని చేస్తున్న మూడు విద్యాసంవత్సరాలకు సంబంధించిన 211 మంది ఉర్దూ ఉపాధ్యాయులకు ఉర్దూ అకాడమీ అధ్యక్షులు మహ్మద్ ఖాజా ముజీబుద్దీన్ ఉర్దూ అకాడమీ తరుపున ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డుతో ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ఉర్దూ భాషాభివృద్ధి కోసం పాటు పడుతున్నదని తెలిపారు.తెలంగాణ ఉర్దూ అకాడమీ కార్యదర్శి బి.సఫీయుల్లా,ఉర్దూ అకాడమీ సూపరిండెంట్ కృష్ణతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నిపార్టీలు బిసి ముఖ్యమంత్రి ప్రకటించి..
## 50శాతం సీట్లు కేటాయించాలి

**బిసిశక్తి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్**



సమావేశంలో అభివాదం చేస్తున్న నగేష్‌ముదిరాజ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 6,ప్రభాతవార్త: రాష్ట్రంలోని అన్ని ప్రధానపార్టీలు బిసి ముఖ్యమంత్రిని ప్రకటించి బిసిలకు 50శాతం సీట్లు కేటాయించాలని బిసిశక్తిసంఘం రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కన్వీనర్ నాగుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 20బిసికులసంఘాలు, సామాజిక ఉద్యమ సంఘాల నేతలు హాజరయ్యారు. ఈసందర్భంగా పిట్ల నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ జనాభాలో అత్యధికశాతం ఉన్న బిసిలు ఎన్నో ఏళ్లుగా అణచివేతకు గురవుతున్నారన్నారు. వచ్చే సార్వత్రిక ,అసెంబ్లీ ఎన్నికల్లో బిసి అభ్యర్థులను గెలుపించేందుకు ప్రతిబిసిఓటరు ప్రతినపూనాలన్నారు. ఏపార్టీ బిసిలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తారో ఆపార్టీకి మద్దతిస్తామన్నారు. అలాగే ప్రతి బిసి కుటుంబానికి 10లక్షలు ఇవ్వడంతోపాటు బిసి కార్పొరేషన్, ఎంబిసి కార్పొరేసన్‌లకు నిధులు కేటాయించి బిసిసాధికారతకు రాష్ట్ర స్థాయి బిసి భవన్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో హైకోర్టు జేఏసీ కన్వీనర్ బత్తులకృష్ణ, బోయకుల సంఘం అధ్యక్షులు బోయగోపి, లంబాడీ హక్కుల పోరాట సమితి బాలాజీ నాయక్, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

## కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

నార్సింగి, ఆగస్టు 6 ప్రభాతవార్త : మున్సిపాలిటీలు, పంచాయతీలలో దశాబ్దాల కాలంగా పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని కోరుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, మూడు దశాబ్దాల తరబడి ప్రభుత్వంకు ఆదాయాన్ని ఆర్జించి పెట్టడంలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మాకు అప్పగించిన పనిని అంకిత భావంతో పూర్తి చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ ఇతర అన్ని శాఖల ఉద్యోగులను క్రమబద్ధీకరించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని, అలాగే మా జీవితంలో కూడా వెలుగులు నింపి మమ్ములను ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. ఇందుకు ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు అంతా మాకు న్యాయం జరిగేలా చూడాలని వినతిపత్రం అందజేశామని నరేందర్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

### న్యాయవాదులకు ప్రత్యేక ప్యాకేజ్ కెటాయించాలి

**నాగుల శ్రీనివాస్ యాదవ్**



ప్రత్యామ్నాయ రాజకీయ సదస్సులో ప్రసంగిస్తున్న హై కోర్టు న్యాయవాది నాగుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు

అడ్డగుట్ట, ఆగస్టు 6 ప్రభాతవార్త: ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న న్యాయవాధుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా రూ.500 కోట్ల బడ్జెట్ కెటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రత్యామ్నాయ రాజకీయ హడక్ కమిటీ కన్వీనర్ హై కోర్టు న్యాయవాధి నాగుల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం సికింద్రాబాద్ ఎస్.డి.రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. న్యాయవాధులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాధుల సంఘం నేతలు బోయ గోపి, జగన్ మోహన్ ముదిరాజ్, బత్తుల క్రిష్ణ, బాలాజీ నాయక్, పరమేశ్వరీ, సత్య నారాయణ, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### జవహార్‌నగర్ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నూతన కార్యవర్గం ఎన్నిక



యూసుఫ్‌గూడ, ఆగస్టు 6, ప్రభాతవార్త : వెంగళరావు నగర్‌లోని జవహార్ నగర్ శ్రీసీతారామంజనేయ స్వామి దేవాలయం నూతన కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించారు. ఇందులో అద్యక్షునిగా గణేష్ ప్రసాద్ సింగ్ 150ఓట్లకు గాను 109 ఓట్లు కైవసం చేసుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా 150ఓట్లకు గాను శిల్పశెట్టి నందుకుమార్ 104 ఓట్లు కైవసం చేసుకున్నారు. కోశాదికారిగా నీలాదామోదర్ 150ఓట్లకు గాను 89ఓట్లతో విజయం సాధించారు. ఆలయ పవిత్రను కాపాడేందుకు తమవంతు కృషి చేస్తామని ఈసందర్భంగా నూతన కమిటి సభ్యులు పేర్కొన్నారు.

## జయశంకర్ సేవలు మరువలేనివి

**టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం**



జయశంకర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సత్యంశ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 6, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. ఆదివారం మూసాపేట ఆంజనేయ నగర్‌లో బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, అధికార ప్రతినిధి డా.సత్యంశ్రీరంగం ముఖ్య అతిథిగా పాల్గొని జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుగూడ రైల్వేస్టేషన్ పనులకు శంకుస్థాపన



రైల్వే స్టేషన్ పనులను ప్రారంభిస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగిలయ్య, కార్పొరేటర్‌లు ఆలె భాగ్యలక్ష్మి, శ్వేతామధుకర్ రెడ్డి

చాంద్రాయణగుట్ట, ఆగస్టు 6 ప్రభాతవార్త : అమృత్ భారత్ స్టేషన్‌ల పథకంలో భాగంగా రూ.26.80 కోట్ల రూపాయలతో ఆధునీకరించనున్న ఉప్పుగూడ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులకు ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ ద్వారా ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనులను పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగిలయ్య, కార్పొరేటర్‌లు ఆలె భాగ్యలక్ష్మి, శ్వేతామధుకర్ రెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్‌ల అభివృద్ధిలో పాతబస్తీ ఉప్పుగూడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఎంపిక చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే చీఫ్ మెడికల్ సూపరిండెంట్ అనురాధ, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీతేజ, ప్రతాప్, మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర, బిజెపి నాయకులు రూప్‌రాజ్, సుమన్ కుమార్, ధీరజ్‌లాల్, జె.అశోక్, శివచంద్రగిరి, పండరీనాథ్, రఘుకాంత్ పాల్గొన్నారు.

## బస్తీ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు



రామారావు నగర్ అధ్యక్షునిగా వెంకటయ్య యాదవ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, ఆగస్టు 6, ప్రభాతవార్త : రామారావునగర్ బస్తీ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. రామారావు నగర్ బస్తీ నూతన అధ్యక్షునిగా బి.వెంకటయ్య యాదవ్, ప్రధాన కారదర్శిగా బి.వెంకట రమణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా మర్యాద పూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావును కలువగా వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం బస్తీలో మాజీ అధ్యక్షులు తమ నియోజకంర్గం బిసి సెల్ అధ్యక్షులు నాగుల సత్యం ఆధ్వర్యంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను ప్రత్యేకంగా సన్మానించారు.తమపై నమ్మకంతో తమకు ఈఅవకాశం ఇచ్చినందుకు తమ వంతు భాధ్యతగా ప్రజలకు, అధికారులకు ప్రజా ప్రతినిధులకు వారధిగా ఉంటూ బస్తీ అభివృద్ధికి తమ వంతు శక్తి వంచన లేకుండా కృషిచేస్తామని నూతన అధ్యక్షులు వెంకటయ్య యాదవ్ పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఆవుల సంజీవ, పి.శివయ్య, బిక్షపతి, ఎమ్‌కృష్ణ, ఎ.సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

### అన్ని సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారమే

చిక్కడపల్లి, ఆగస్టు 6ప్రభాతవార్త: ఎస్సీలు, గిరిజనులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బంధ్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు పి.వీరస్వామి అధ్యక్షతన కారంచేడు, చుండూరు, లక్ష్మీపేట మృతవీరులకు నివాళులు అర్పిస్తూ సదస్సు జరిగింది. ఈ సదస్సులో పలు తీర్మాణాలను ఆమోదించారు. ఈ సమావేశంలో దక్షిణమధ్యరైల్వే పూర్వ సీఎంఈ డి.పోతరాజు, దక్షిణమధ్యరైల్వే రిటైర్డ్ సీసీఎం ఎ.భరత్‌భూషణ్, బంధ్ సొసైటీ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఎర్ర దేవదానం, ఎస్.నర్సింగరావు, ప్రొఫెసర్ నతానియేలు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రధాన కార్యదర్శి వి.కామేశ్వరరావు, బెజ్జంకి రాంబాబు, డిఎం.అశోక్‌కుమార్, జి.కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో మాట్లాడుతున్న మాజీసర్పంచి స్రవంతినవీన్‌గుప్త

## ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కలిసిన స్రవంతి నవీన్‌గుప్త

**శివ్వంపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త:** మండల కేంద్రం మాజీ సర్పంచి పులిమామిడి స్రవంతి నవీన్‌కుమార్‌గుప్త అనుచరులతో కలిసి ఆదివారం ఉదయం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శివ్వంపేటతో పాటు అన్ని గ్రామాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే వారితో అన్నారు. నవీన్ ఎటువంటి అవసరం ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సూచించారు. త్వరలో శివ్వంపేటకు వస్తానని ఎమ్మెల్యే అన్నారు. స్రవంతి నవీన్‌కుమార్‌గుప్త వెంట మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగం విజయ వెంకటేష్, సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, వారాల గణేష్, కె. రవీందర్‌గౌడ్, వజ్జ నాగేష్, ఇసారపు రాజుగౌడ్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, ఈసుగారి అరుణ్, కాముని నాగేష్, వర్రె మల్లేష్, ముత్యాలు, రవితేజ తదితరులు ఉన్నారు.

## దుబ్బాకలో బిఎస్‌పిని గెలిపించుకుందాం



మాట్లాడుతున్న బిఎస్‌పి నాయకులు

**దుబ్బాక, ఆగస్టు 6, ప్రభాతవార్త:** దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యతిధిగా జిల్లా అధ్యక్షుడు ఈఆర్ మోహన్ పాల్గొని మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గంలో జరగబోయే ఎన్నికల్లో బిఎస్‌పిని గెలిపించుకునేందుకు అందరం కలిసి కట్టుగా పని చేదమన్నారు. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ధీటుగా ఎదుర్కునేందుకు బిఎస్‌పి తగిన ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రతి కార్యకర్త పార్టీకి అనుకూలంగా పనిచేయాలన్నారు. అతి త్వరాలో సిద్దిపేట జిల్లాలో రాష్ట్ర నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు వచ్చి విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ అనాజిపూరం సంజీవ్, నియోజకవర్గ అధ్యక్షుడు జింక సంజీవ్, ఉపాధ్యక్షుడు జీడిపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి బెల్లం రాజేష్, కోశాధికారి ఎడ్ల శంకర్, రాయపోల్ అధ్యక్షుడు స్వామి, ఉపాధ్యక్షుడు కృష్ణ, దౌల్తాబాద్ అధ్యక్షుడు నర్సింలు, ఉడుత స్వామి, దుబ్బాక మండల అధ్యక్షుడు రాజు, నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: కౌన్సిలర్



నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న కౌన్సిలర్

**హుస్నాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం రోజున పట్టణంలోని 11వ వార్డులో మున్సిపల్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం పది గంటల పది నిమిషాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వార్డులోని ఇంటింటికి తిరిగి పారిశుద్యంపై అవగాహన కల్పించడంతో పాటు వర్షం నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఆ నీరు నిల్వ ఉండడం వల్ల జరిగే అనర్థాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్, వార్డు ఆఫీసర్ శారదతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలకు దేహాలను ఇచ్చేందుకు ముందుకొచ్చిన కుటుంబం



అంగీకార పత్రాన్ని అందిస్తున్న రాజమౌళి కుటుంబం

**హుస్నాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** మరణానంతరం తమ దేహాలను సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అందించేందుకు హుస్నాబాద్‌కు చెందిన న్యాయవాది సావుల రాజమౌళి కుటుంబం ముందుకు వచ్చింది. శనివారం రాత్రి ఆయన 49వ జన్మదిన వేడుకల సందర్భంగా తన దేహాన్ని మెడికల్ కళాశాలకు ఇచ్చేందుకు అంగీకార పత్రాన్ని శరీర దాతల సంఘం నాయకులకు అందించగా ఆయనను ఆదర్శంగా తీసుకుని తన భార్య సరితలక్ష్మి కూతురు హర్షశీలు కూడా తమ దేహాలను ఇచ్చేందుకు అంగీకార పత్రాలను ఆ సంఘం నాయకులు బూట్ల రాజమల్లయ్య, మోహన్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ కుటుంబాన్ని ఆరదృంగా తీసుకున్న తమ దేహాలకు మెడికల్ కళాశాలలకు ఇచ్చేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొండపాక, ఆగస్టు 6, ప్రభాతవార్త :** మంగోల్ గ్రామానికి చెందిన తోసుపల్లి కనకయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ పుల్లోజు కిరణ్ కుమార్ చారి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ॥ 10 వేలను ఆర్థిక సహాయంగా అందించారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని సూచించారు.

## విఆర్‌ఓలను పాత పద్ధతిలోనే కొనసాగించాలి

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** విఆర్ఓలను ఓట బంది పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఓట బంది విఆర్ఎల వరి ౫ంగ్ కమిటీ కన్వీనర్ అస రవి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సిద్దిపేట కోమటి చెరువు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14 వేల మంది పట్టాదారులమని చెపుకుంటున్న విఆర్ఓల కోసం సీఎం కేసీఆర్ 4 లక్షల ఓట బంది విఆర్ఓ కుటుంబాలకు అన్యాయంచేస్తు వారిని పర్మినెంటు చేసి ప్రమోషన్‌లు కలి ్పంచడం సరైంది కాదన్నారు. పరీక్ష రాసి వచ్చిన వారిని వారసత్వ విఆర్ఓలను పర్మినెంటు చేయండి కాని ఓట బంది పద్దతిలో పని చేసుకుంటున్న వారి పొట్ట కొట్ట కూడదని హితవు పలికాలు. ప్రభుత్వం ఇప్పటికైన పునరాలోచించి ఇచ్చిన జిఓ ఎంఎస్ నెంబర్ 81ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మా అవేదనను ప్రభుత్వం పట్టించుకోకపోతే 4 లక్షల మందితో భారీ బహిరంగా సభ నిర్వహించి మా సత్త ఎమిటో నిరుపించుకుంటామని హెచ్చరించారు. అంతకు ముందు ఓట బంది విఆర్ఓల వర్కింగ్ కమిటీని ఎక గ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా అస రవి, కో కన్వీనర్‌లుగా పుట్ట రాజు రాయపోల్, సంజీవ్ సిద్దిపేట రూరల్, రాజు చిన్నకోడూరు, అనిల్ నంగునూరు, బోయిని వెంకట్, భూంపల్లి, శంకర్ బెజ్జంకి, బిక్షపతి తొగుటతో పాటు బంద సర్సింహులు, బి.రాములు, కె.శంకర్‌లను సలహాదారులుగా ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న అస రాజు

# జయశంకర్ సార్ ఆశయాలను నిరంతరం కొనసాగిస్తాం

### ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త :**
తన జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, తెలంగాణ ఏర్పాటుకు అంకితం చేసిన వ్యక్తి అచార్య జయశంకర్ సార్ అని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. అచార్య జయశ ంకర్ 89వ జయంతి సందర్భంగా సిద్దిపేటలోని ముస్తాబాద్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ సార్ మనమధ్యలో లేకున్నా ఆయన పోరాట పటిమ, తపన రాష్ట్ర సాధనలో అయన కృషి ఎవరూ మర్చిపోలేరని తెలిపారు. జయశంకర్ సార్ అశయాలను కొనసాగిస్తామన్నారు. అయన వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.



జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మంత్రి

**ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళులు...**

**సిద్దిపేట రూరల్, అగస్టు 6, ప్రభాతవార్త :**
ఆచార్య జయశంకర్ చివరి శ్వాస వరకు తెలంగాణ సాధన కోసం పోరాటం చేశారని తెలంగాణ నాన్ గెజిటెడ్ అఫీసర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కొమాండ్ల విక్రమ్‌రెడ్డిలు అన్నారు. అచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాధనలో భాగంగా జయశంకర్ ఎక్కడ రాజీపడలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొన్నారని తెలిపారు. కార్యక్రమంలో టిఎన్జీవోస్ నాయకులు కృష్ణమూర్తి, నరేష్, నగేష్, శశిధర్, రఘురామకృష్ణ, వెంకటేష్, అంజనేయులు, రాజు, నదీమ్, చంద్రశేఖర్, విజయభాస్కర్ పాల్గొన్నారు.

**నర్సాపూర్...**

**నర్సాపూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలోని ఆదివారం విశ్వకర్మ, విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్వర్యంలో తెలంగాణ స్పూర్తిప్రధాత ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం భవనంలో ప్రొపెసర్ జయశంకర్‌చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహమణ సంఘం జిల్లా ప్రధాన కార్యదరినంశ కృపాచారి, నర్సాపూర్ మండల అధ్యక్షులు నరెందర్ చారి, నాయకులు సదానందచారి, దశరథచారి, అంజయ్య చారి, దయానంద్‌చారి, నరెందర్‌చారి, ఆంజనేయులు చారి, రమేశ్‌చారి, వెంకటేశ్‌చారి, శ్రీనివాస్‌చారి, బ్రహ్మయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

**మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...**

**మెదక్ అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త:**
తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఆదివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ సార్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, నాయకులు పెరికె కిషన్, నాగేష్, ముకుందం, జుబేర్, రమేష్, మహేష్, చాంద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేటలో జయశంకర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



నర్సాపూర్‌లో జయశంకర్ చిత్రపటానికి...



మెదక్‌లో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి...

## గద్దర్ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో జరపాలి

### -టిపిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ డిమాండ్

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 6 ప్రభాతవార్త:** మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు నిరంతరం శ్రమించిన గద్దర్ మృతి తీరని లోటని, ప్రభుత్వం ఆయన అంత్యక్రియలను అధికార లాంఛనాలతో జరపాలని పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గద్దర్ సేవలను తెలంగాణ ప్రజలు గుండెల్లో ఉంచుకున్నారని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. సోమవారం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.

## జడ్పీ నిధులు మంజూరు



మాట్లాడుతున్న పట్లోరి రాజు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాలకు జడ్పీ నిధులు మంజూరైనట్లు బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని జడ్పీ పాఠశాలలోని అదనపు గదుల నిర్మాణం కోసం 3.90లక్షలు, గవ్వలపల్లిలో మురికి కాల్వలకు, 3.50లక్షలు, చెన్నాయిపల్లిలో మురికి కాల్వలకు 3లక్షలు, రుద్రారంలోని పెద్దమ్మ దేవాలయంలో బోరు బావి పనులకు 1.25లక్షలు, చందాపూర్‌లో మురికి కాల్వలకు 3.25లక్షలు, సంగాయపల్లిలో బోరుబావి పనులకు 50వేల రుపాయలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన జడ్పీటీసీ పట్లోరి మాధవి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, రుద్రారం సర్పంచి మంచాల లక్ష్మణ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రం, మండల నాయకులు పడాల శ్రీనివాస్, తోట రమేష్, శివులు, నెల్లూరు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా వ్యవసాయాధికారిగా గోవిందు బాధ్యతల స్వీకరణ

**మెదక్ అర్బన్, ఆగస్టు6 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా వ్యవసాయ అధికారిగా మేకల గోవిందు బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని వ్యవసాయ కమీషనర్ కార్యాలయం నుండి మెదక్ జిల్లా బదిలీపై రావడం జరిగింది. ఇక్కడ జిల్లా వ్యవసాయ అధికారిగా పనిచేసిన ఆశాకుమారి హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు మాట్లాడుతూ రైతులకు పంటల మార్పిడితో అధిక లాభాలు వస్తాయని, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి జిల్లాను వ్యవసాయ రంగంలో వివిధ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మొయినాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** మండలంలోని సురంగల్ 11కెవి, శ్రీరాంనగర్ 11కెవి ఫీడర్‌లలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఈ నెల 7 సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ బానోత్ హాము ఒక ప్రకటనలో తెలిపారు. సురంగల్, శ్రీరాంనగర్, ముస్తాఫా హిల్స్, శ్రీరాంనగర్, సురంగల్‌లోని అన్ని ఫాంహౌస్‌లకు విద్యుత్ సరఫరాలో ఆ రోజు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అంతరాయం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని రైతులకు రుణమాఫీ డ్రామాలు

### కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ ప్రసిడెంట్ రెడ్డిపల్లి అశోక్‌గౌడ్

**నర్సాపూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రైతులకు లక్ష రూపాయిలు రుణమాపి చేస్తానని చెప్పి నాలుగున్నర ఏళ్ళుగా రైతులను అరి గోస పెట్టి నేడుఎన్నికలు ఉన్నాయని రైతులకు రుణమాపి చేస్తానని మాయ మాటలు చెప్పగానే ముఖ్యమంత్రికి పాలాబిషేకాలు చేయడం సిగ్గు చేటని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ ప్రసిడెంట్, మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్ విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ళుగా లక్ష రూపాయిల వరకు ఉన్న పంట రుణాలుమాపి చేయక పోవడం వల్ల రైతులు వడ్డీ లేక అప్పులపాలయ్యారని అన్నారు. బ్యాంక్ అధికారులు పంటరుణాలు కట్టాలని వత్తిడి తెస్తుండంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇటు రుణమాపీ కాక అటు తీసుకున్న పంటరుణం తీర్చలేక వడ్డిలు ఎక్కువై రైతులు అధోగతి పాలు చేశాడని వాపోయారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న రుణమాపి వడ్డీలకు సరిపోదని ఆయన ఎద్దేవా చేశారు. పంట రుణాలు మాపి చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న ముఖ్యమంత్రికి పాలాబిషేకాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రుణమాపి చేస్తానని కాలయాపన చేసిన ముఖ్యమంత్రికి రైతులు ఇప్పుడు గుర్తుకు వచ్చారాఅని ప్రశ్నించారు. ఇటువంటి మోసపూరిత మాటలను రైతులు ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఈ మేరకు తెలంగాణ రైతులు కాంగ్రెస్ పార్టీ పక్షానే ఉన్నారన్నారు. రాబోయె ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాదనే సంకేతాలు రావడంతోనే సిఎం కెసిఆర్ రైతులను మచ్చిక చేసుకోవడం కోసం రుణమాపి డ్రామా చేస్తున్నాడని అన్నారు. రైతుల ముందు సిఎం కెసిఆర్ డ్రామాలు సాగవని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు 2 లక్షల రుణమాపి ఏకకాలంలో చేస్తుందని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ ప్రసిడెంట్, మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్ వెల్లడించారు.

## 133వ రోజులకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

**రామాయంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:**
రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 133వ రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఏడు సంవత్సరాలుగా చేస్తున్న పోరాటాన్ని గుర్తించి ఇంతకాలం తరువాత అసెంబ్లీ లో మాట్లాడుతూ రామాయంపేట ప్రజలు రెవెన్యూ డివిజన్ కావాలని కోరుకుంటున్నారని, ఇక్కడ ఏర్పాటు చేసిన కొత్త మండలాలతో కలిపి రెవెన్యూ డవిజన్ చేయడానికి అవకాశాలునానయని అసెంబ్లీలో మాట్లాడటం సంతోషకరం అని అన్నారు. అలాగే అసెంబ్లీలో మాట్లాడి సీఎం దృష్టికి తిసుకెళ్లామని కాకుండా రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించేంత వరకు పెద్ద నాయకుల దృష్టికి తిసుకెళ్తూనే ఉండాలని, గెజిట్ విడుదల అయ్యే వరకు ప్రయత్నం చేస్తూనే ఉండాలన్నారు. అంత వరకు రెవెన్యూ డివిజన్ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.




దీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు



నియామకం పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

## బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయమే

**మిరుదొడ్డి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం అన్నారు. మండలంలోని మల్లుపల్లిలో కాంగ్రెస్ గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని అదివారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా రత్నాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా జహంగీర్లను ఎన్నుకొని నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాజేశం మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు హర్షద్, మహేష్, నవాజ్, శ్రీనివాస్, నాగరాజు, రాములు, బాలు, కొండల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**కోహెడ, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మైనంపల్లి, పర్వేద గ్రామంలో అర్ఎంపి వృత్తిని కొనసాగిస్తూ కొన్ని రోజుల క్రితం మరణించిన సారయ్య, రామచంద్రం బాధిత కుటుంబాలకు ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా అదివారం అర్ఎంపిలు బాధిత కుటుంబీకులను పరామర్శించి రూ.50 వేల అర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో అర్ఎంపి మండల సంఘం సభ్యులు పరంధాములు, ప్రభాకర్, అంజనేయులు, శ్రీనివాస్, సంపత్, తిరుపతి, రాజ్‌కుమార్, రమేష్, శ్రీనివాస్, శంకరయ్య, రాజమౌళి, రాజేందర్, ముత్యంరెడ్డి, రాజ్‌కుమార్, గాయత్రికుమార్, శ్రీను, సదానందం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘాల కార్యవర్గాల రద్దు

### -తాలుకా అధ్యక్షుడు నారాయణ ముదిరాజ్

**జహీరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల ముదిరాజ్ కార్యవర్గాలను రద్దు చేసినట్లు తాలుకా అధ్యక్షులు నారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని శాంతినగర్‌లో గల ముదిరాజ్ సంఘం భవన్‌లో ముదిరాజ్ సంఘం నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నారాయణ కమిటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ముదిరాజ్ సంఘం సభ్యత్వం, భవిష్యత్తు కార్యక్రమాలపై ఈ నెల 13వ తారీఖున రంజోల్‌లోని ముదిరాజ్ సంఘం స్థలంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు నారాయణ ప్రకటించారు.

## దళిత బంధు కాదు.. దళారుల బంధు



అంకిరెడ్డిపల్లిలో ఎంపిపి, సర్పంచ్ దిష్టి బొమ్మల ఊరేగిస్తున్న దృశ్యం

**కొండపాక, ఆగస్టు 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం దళితబందు అన్ని కుటుంబలకు ఇవ్వాలని ఇది దళిత బందు కాదు దళారుల బందు, బిఆర్ఎస్ బందు అంటు నినాదాలు చేస్తు గ్రామ దళితులు సర్పంచ్ బడేకోల్ లావణ్య, ఎంపిపి ర్యాగల సుగుణ దిష్టి బోమ్మలను గ్రామంలో దప్పు చప్పులతో ఊరేగించి దహనం చేశారు. పార్టీలతో సంబందం లేకుండా దళితులందరికి ఇవ్వలని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇవ్వకుండా అర్హులైన వారితతకి న్యాయం చేయాలని, నాయకుల అనుచరులకే ఇచ్చే అవకాశాలున్నాయని ఆరోపించారు.

## బోరు బావి పనులు ప్రారంభం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మండల పరిది గజగట్లపల్లిలో మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్‌రావు తన స్వంత నిధులతో ఆదివారం బోరుబావిని తవ్వించారు. బోరు బావి నీరు పుష్కలంగా పడటంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసి రోహిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సురేష్‌గౌడ్, లింగంరాజ్, సత్తయ్య, వెంకటయ్య, ఆజాం, ప్రభాకర్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



బోరుబావి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

## చెరువులో పడి యువకుడి మృతి

**జహీరాబాద్(కోహీర్), ఆగస్టు 6, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని పర్సపల్లి తైదల్ చెరువులో ఓ యువకుడు స్నానం చేస్తూ ప్రమాదావశాస్తు నీట మునిగి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. కోహీర్ ఎస్ఐ సురేష్ కథనం ప్రకారం... మండలంలోని సజ్జాపూర్ గ్రామానికి చెందిన మంగలి నర్సింలు(35) చెరువులో స్నానం చేస్తూ ప్రమాదావశాస్తు చెరువులో పడి మృతి చెందాడు. మృతుడి తమ్ముడు మంగలి శ్రీనివాస్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# రామలింగారెడ్డి సేవలు మరువలేనివి

**మిరుదొడ్డి, ఆగస్టు 6, ప్రభాతవార్త :**
దుబ్బాక మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సేవలు మరువలేనివని మోతే గ్రామ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే రామలింగారెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా అదివారం ఇయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీశ్రేణులు, గ్రామస్తులు, అంగన్‌వాడీ, అశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**రామలింగారెడ్డి స్వగ్రామంలో...**

**దుబ్బాక, ఆగస్టు 6, ప్రభాతవార్త:**
దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా రామలింగారెడ్డి స్వగ్రామంలో ఆయన విగ్రహం వద్ద రామలింగా రెడ్డి సతీమణి సోలిపేట సుజాత, కుమారుడు సోలిపేట సతీష్ రెడ్డిలు, బిఆర్ఎస్ నాయకుడు ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మామీడి మోహన్ రెడ్డి, నాయకులు విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు సోలీపేట సతీష్‌రెడ్డి మాట్లాడుతూ రామలింగారెడ్డిపైఉన్న అభిమానంతో తృతీయ వర్ధంతికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు మాట్లాడుతూ, పీడిత ప్రజలకోసమే నిరంతరం కృషి చేశారన్నారు. రాడీకల్ ఉద్యమం నుండి తెలంగాణ ఉద్యమం వరకు కీలంగా పనిచేసి ప్రజల మెప్పు పొందారన్నారు. రామలింగారెడ్డి ఆశాయ సాధనలో భాగంగా రాజకీయలకతితంగా త్వరలో నియోజకవర్గం స్థాయిలో పేదలకు సేవ చేసేందుకు ఆర్ఎల్ఆర్ ట్రస్ట్ ఏర్పాటే చేసి =పేదలకు సేవ చేస్తామన్నారు. అలాగే దుబ్బాక పట్టణంలో వందపడకల ఆసుపత్రి మందు రామలింగా రెడ్డి చిత్ర పటానికి మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, జిల్లా బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డిల ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఉన్నారు. దుబ్బాక ఫైల్ ఫోటో 2: దివగంత ఎమ్మెల్యే

**రామలింగారెడ్డికి ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి నివాళి**

**దుబ్బాక, ఆగస్టు 6, ప్రభాతవార్త:**
ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఎంపి కార్యాలయంలో ఆదివారం ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యే రామలింగారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి సేవలు మరచిపోలేనివని, ఆయన పేదల పక్షాణ నిలిచే వారిని, బడుగు బలహీన వర్గ ప్రజల క్షేమం కోసం నిరంతరం తపించేవాడ న్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రవి, పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, కౌన్సిలర్ ఆస యాదగిరి, నాయకులు శ్రీనివాస్, గన్నె భూంరెడ్డి, రోట్టె రాజ మౌళి పంతులు, కొత్త కిషన్‌రెడ్డి, చింతల కృష్ణ, పండ్ల రాములు, దమ్మగౌని ప్రశాంత్‌గౌడ్, పాల్గొన్నారు.



దుబ్బాకలో ఎమ్మెల్యే రామలింగారెడ్డి విగ్రహానికి నివాళ్ళర్పిస్తున్న దృశ్యం



దివగంత ఎమ్మెల్యే రామలింగా రెడ్డి చిత్ర పటానికి నివాళ్ళు అర్పిస్తున్న ఎంపి


కందువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న దామోదర్ రాజనర్సింహ

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**మునిపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మండలంలోని పిల్లోడి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులను ఉమ్మడి రాష్ట్ర మాజీ డిప్యూటీ సిఎం దామోదర్ రాజనర్సింహ కందువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి నూకలు చెల్లినాయన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించిన డిక్లరేషన్‌తో ప్రజలు బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పేందుకు సిద్ధమయినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకుడు సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సుభిక్షానికి మాయికోడ్‌లో యజ్ఞాలు


మైకోడ్‌లో యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

**మనూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** గ్రామం సుభిక్షంగా ఉండాలని వేడుకుంటూ మాయికోడ్‌లో ఆదివారం యజ్ఞ హోమాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి ఆదివారం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో యజ్ఞం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఆదివారం వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా దంపతులు పిల్లా పాపలతో కలిసి పూజలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన శ్రీశైల, శివరాజ్ దంపతులు యజ్ఞ పూజల్లో పాల్గొని భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ భక్తులు, వివేకానంద సేవా సమితి బాధ్యులు భీమన్న, బీరన్న, సంగమేశ్వర్, నారాయణ, చంద్రకాంత్, రాజ్ కుమార్, రేవన్న, కరెప్ప, సిహెచ్ సంగమేశ్వర్, అభిలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో భక్తుల కోలాహలం


దుర్గమ్మ దర్శనానికి బారులుతీరిన భక్తులు(ఇన్‌సెట్‌లో పూజలందుకుంటున్న వనదుర్గామాత

**పాపన్నపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో కోలాహలంగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పిల్లలతో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలను సందడిగా మారాయి. భక్తులు తలనీలాలు సమంర్పించి మంజీరా పాయల్లో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారికి ఒడి బియ్యం, బోనాల సమర్పణ, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఇఓ సార శ్రీనివాస్ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజు, లక్ష్మీనారాయణ, నర్సింలు, యాదగిరి, వరుణాచారి తదితరులతో తగు సౌకర్యాలు కల్పించారు. అర్చకులు శంకరశర్మ, పార్థివశర్మ, రాముశర్మ, రాజశేఖర్‌శర్మ మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## జంగిలో కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కంగ్టి, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రైతుల పంట రుణాలను మాఫీ చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి మండలంలోని జంగి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఆదివారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు రుక్మిణి బాయి అంబాజీ, గ్రామ సర్పంచ్ రాజు పాటిల్, బిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కంగ్టిలో పాస్టర్‌ల శాంతి ర్యాలీ


కంగ్టిలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్‌లు

**కంగ్టి, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మణిపూర్ రాష్ట్రంలో కొనసాగుతున్న సంఘటనలను శాంతించాలని కంగ్టిలో ఆదివారం పాస్టర్‌లు శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్‌లు కుమార్ రాజ్, ఏసప్ప, శేఖర్, సామేల్, బాబురావు, మనోహర్, భీమన్న, లక్ష్మణ్, సుమంత్, సాయిలు, హన్మాత్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న జగదీశ్వర్ స్వామి

**సదాశివపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని బడంపేట గ్రామంలోని రాచణ్ణ స్వామి దేవాలయ పూజారి జగదీశ్వర్ స్వామి సువర్ణ కంకణ అవార్డును అందుకున్నారు. హైద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం లలితాకళా ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ సువర్ణ కంకణ అవార్డును ఆదివారం ప్రధానం చేశారు. అవార్డును అందుకున్న చంద్రశేఖర్ స్వామిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా వీరశైవ సమాజం ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్ పాల్గొన్నారు.


సువర్ణ కంకణం అవార్డును అందుకుంటున్న పూజారి జగదీశ్వర్‌స్వామి


సదాశివపేటలో జయశంకర్ సార్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం


ఖేడ్ మైనార్టీ గురుకులంలో జయశంకర్ సార్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం


పాపన్నపేట జయశంకర్ సార్‌కు నివాళులర్పిస్తున్న అధ్యాపకులు


జయశంకర్‌సార్‌కు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి


జయశంకర్ సార్‌కు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్


జహీరాబాద్‌లో జయశంకర్ సార్‌కు నివాళులర్పిస్తున్న ఎంపి బిబి పాటిల్

# ప్రొ. జయశంకర్ సార్‌కు ఘన నివాళులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణసాధనలో ప్రొఫెసర్ జయశంకర్ కృషి ఎనలేనిదని జిల్లా రెవెన్యూఅధికారి నగేష్ అన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కలెక్టరేట్‌లో ఆచార్య జయశంకర్ 89వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనచేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిఆర్ఓ నగేష్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ పోరాటంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇడి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

**చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో...**

సంగారెడ్డిలోని రాష్ట్ర చేనేత అబివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ క్యాంపు కార్యలయంలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవా లను బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో చింతా సాయినాథ్, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, పట్టణ ఆధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యాదర్శి నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, మసూద్, పరుశురాం పాల్గొన్నారు.

**టిఎస్ఆర్‌డిసి ఆధ్వర్యంలో...**

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలను సంగారెడ్డిలోని టిఎస్ఆర్‌టిసి మెదక్ రీజియన్ కార్యాలయంలో నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి రిజినల్ మేనేజర్ ఎస్.సుదర్శన్ పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యాక్రమంలో డిప్యూటి రిజినల్‌మేనేజర్ జ్యోస్న, అసిస్టెంట్ మేనేజర్ శివరామ్,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

**అందోలులో...**

**జోగిపేట, ఆగస్టు 6,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం అందోలులో ఘనంగా నిర్వ హించారు. బిఆర్ ఎస్ నాయకులు జోగిపేట జోగి నాథ చౌరస్తాలో ఆయన ఫొటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. విఆర్ఏల జెఎసి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో జయ శంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ క్యాంపు కార్యాలయంలో జయ శంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో ఆయన కీలకంగా వ్యవహరిం చారని అన్నారు.

**సంగారెడ్డి పట్టణంలో...**

**సదాశివపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలో ఆదివారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ సార్ చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు కొత్లాపూర్ శ్రీనివాస్, జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు మల్లేష్ ముదిరాజ్, నాయకులు సుధాకర్, నియోజకవర్గ ఇంచార్జి పిట్టల రమేష్ ముదిరాజ్, పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు ఆర్‌కె తరుమల్, నర్సిములు, బొట్టు వెంకన్న, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

**ఖేడ్ మైనార్టీ గురుకులంలో...**

**నారాయణఖేడ్, ఆగస్టు 6ప్రభాతవార్త:** మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మైనార్టీ పాఠశాలలో ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు తారాసింగ్, రాములు, జ్యోతి, అనిత, వాజీద్, గోపాల్, వార్డెన్ ఇబ్రాహీం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**రామచంద్రాపురం డివిజన్‌లో...**

**రామచంద్రాపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమస్ఫూర్తి ప్రధాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌సార్ జయంతి వేడుకలను రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఆయా డివిజన్‌లలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన జయశంకర్ చిత్రపటాలకు కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కార్పొరేటర్లు సింధూ ఆదర్శ్‌రెడ్డి, బూరుగడ్డ పుష్పనగేష్, ప్రజలు, సొసైటీ బాధ్యులు, బల్ల నర్సింగ్, గడ్డం కుమార్, సజ్జ యాదయ్య, కుమ్మరి సత్యనారాయణ, రాణియాదవ్, ప్రీతిగౌడ్, బల్ల శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, చాకలి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


సంగారెడ్డిలో మాట్లాడుతున్న డిఆర్ఓ నగేష్

**పాపన్నపేటనలో...**

**పాపన్నపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఆదివారం పాపన్నపేటలోని జూనియర్ కళాశాలలో ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జయశంకర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఆదివారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. జయశంకర్ చిత్రపటానికి ఎంపి బిబి పాటిల్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డిలు పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ తెలంగాణ సాధన కొరకు చేసిన త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నరోత్తం, షేఖ్ ఫరీద్, పెంటారెడ్డి, ఉమాకాంత్ పాటిల్, ఇజ్రాయిల్ బాబి తదితరులు పాల్గొన్నారు.



## మాహంకాళి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న సునీతాలక్ష్మారెడ్డి

వెల్దుర్తి, ఆగస్టు6 ప్రభాతవార్త: మండల కేంద్రమైన మాసాయిపేటలో మహంకాళి జాతర ఉత్సవాలను ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహంకాళి అమ్మవారి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. నూతన మండలంగా ఏర్పడిన మాసాయిపేట ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో గ్రామంగా ఉన్న మాసాయిపేట నూతన మండలంగా ఏర్పడటం ఆనందంగా ఉందన్నారు. అందరూ ఐక్యమత్యంతో ఉండి అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచి నాగరాజు, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు నర్సింలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

**శివ్వంపేట, ఆగస్టు6 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు, నర్సాపూర్ నియోజకవర్గ గౌడ సంఘం ముద్దుబిడ్డ దుర్గప్పగారి అశోక్‌గౌడ్‌ను శివ్వంపేట మండల గౌడ సంఘం అధ్యక్షులు కొడకంచి రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుర్గప్పగారి అశోక్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల సంక్షేమం కోసం తనవంతు పూర్తి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, శివ్వంపేట మండల బీసీ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, ఇసారపు రాజుగౌడ్, కొడకంచి గణేష్‌గౌడ్, కొత్తపేట రాజాగౌడ్, రాంచంద్రంగౌడ్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.


గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిని సన్మానిస్తున్న దృశ్యం


పాపన్నపేట ముదిరాజ్ యువజన సంఘం కార్యవర్గం దృశ్యం

## ముదిరాజ్ సంఘం యువజన కార్యవర్గం

**పాపన్నపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మండల ముదిరాజ్ యువజన సంఘం మండల కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. పాపన్నపేటలోని మంజీరా గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో మండల కార్యవర్గాన్ని నియమించుకున్నారు. మండల అధ్యక్షులుగా కుర్తివాడకు చెందిన పుట్టి కిరణ్, ఉపాధ్యక్షులుగా బాచారం గణేష్, నీరుడి మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా బాచారంకు చెందిన కర్రెల వెంకటేశం, యూసుఫ్‌పేటకు చెందిన చామంతుల కిరణ్, కార్యదర్శులుగా నరసింహులు, లక్ష్మణ్, మల్లేశం, రొడ్డ రాజు, పుట్టల మల్లేశం, నరేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కమిటి అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నర్సాపూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గం నుండి సుమారు వంద మంది ఇతర పార్టీల కార్యకర్తలు టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ అల్తాఫ్ తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన వివిద గ్రామాల యువకులు సుమారు వంద మంది శనివారం హైద్రాబాద్‌లోని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కార్యాలయంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురడం ఖాయమాన్నా ధీమాను వ్యక్తం చేవారు. కార్యక్రమంలో నాయకులు సయ్యదఅల్తాఫ్, మల్లేష్,సోఫి, ముజీద్, సాదక్, మహేశ్, రమేశ్, నవీన్‌నాయక్, మోహన్‌నాయక్, ఉన్నారు.


రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన యువకులు

## విద్య, వైద్య అన్నదానాలతో సమాజం సుభిక్షం

### దత్త విజయానంద తీర్థస్వామీజీ

**రామచంద్రాపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** విద్య, వైద్య, అన్నదానాలతో సమాజం సుభిక్షంగా ఉంటుందని దత్తవిజయానంద తీర్థ స్వామీజీ అన్నారు. భారతీనగర్ డివిజన్‌లోని ఎల్ఐజి కాలనలో శ్రీకార్యసిద్ధి పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో నెల రోజులుగా 20వ చాతుర్మాస్య వ్రతదీక్ష మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా దత్తవిజయానంద తీర్థ స్వామీజీ మాట్లాడుతూ ఆధ్యాత్మికను పెంపొందించేందుకు చాతుర్మాస్య దీక్ష మహోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 29వ తేదీతో మహోత్సవాలు ముగుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ తమశక్తికి అనుగుణంలో విద్య, వైద్యం అన్నదానాలు చేయాలని సూచించారు. పంచముఖి ఆలయంలో నిత్యం అన్నదానం, వైద్య దానం చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఉదయం, సాయంత్రం యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి 27వ తేదీ వరకు శత చండీ యాగం, 13న విష్ణుసహస్రనామ పారాయణం చేయడం జరుగుతుందన్నారు. ప్రతినిత్యం సాయంత్రం వేళలో మార్కండేయ పురాణ ప్రవచనాలు కొనసాగుతున్నాయన్నారు. సెప్టెంబర్ 7న గణపతి సచ్చితానంద స్వామీజి హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో భక్తులతో భగవద్గీత పారాయణం చేయించనున్నారన్నారు. గోమాతను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు.

## మృతుల కుటుంబానికి బిఎస్‌పి ఆర్థిక సహాయం

**ఝురాసంగం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** విద్యుత్ ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన కుప్పానగర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ నాగేష్ కుటుంబాన్ని ఆదివారం బిఎస్‌పి అసెంబ్లీ ఇంచార్జి పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా సిద్దు రావణ్ మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి బిఎస్‌పి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు బాబురావు, రాజు, యాదగిరి, ఆరుణ్, మోజిస్, బన్సీ, చిన్న, సుధాకర్, సంగమేష్, కృష్ణ, మారుతి, అంజన్న, తుకారం పాల్గొన్నారు.

## గుండమ్మ ఆలయంలో బోనాల పండగ

**రామచంద్రాపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కానకుంటా ఫేస్ 1 వద్ద గల గుండమ్మ ఆలయంలో ఆదివారం బోనాల పండగను ఘనంగా జరుపుకున్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి బోనాలను ఊరేగించారు. బోనాల కార్యక్రమంలో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సిఎం మల్లేష్, బల్ల నర్సింగ్, గడ్డం కుమార్, సజ్జ యాదయ్య, కుమ్మరి సత్యనారాయణ, కుశాంగుల దాస్, బంటు నర్సింహ,బంటు సత్యనారాయణ, రాణి యాదవ్, ప్రీతి గౌడ్, బల్ల శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, చాకలి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఫ్రెండ్ షిప్ దినోత్సవం

**సదాశివపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** పట్టణంలోని బంగారు మైసమ్మ ఆలయంలో ఆదివారం హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డేను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. అంతకుముందు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ మంజీర రైతు సమాఖ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్, పూర్వ విద్యార్థులు, స్నేహితుల బృందం అధ్యక్షులు గంట శివయ్య, వీరేశం, శంకర్, రవి పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం

**మనూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మండలంలో ఆదివారం బ్రాహ్మణ సంఘం ఎన్నికలను జరుపుకున్నారు. సంఘం మండల అధ్యక్షులుగా సతీష్ కుల్‌కర్ణి, ఉపాధ్యక్షులు నరేందర్‌రావు, రవీందర్‌రావు, ప్రధానకార్యదర్శిగా మధుసూదన్ రావు, సంయుక్త కార్యదర్శులుగా కిరణ్‌కుమార్ దేశ్‌ముఖ్, సంధ్య, కోశాధికారిగా సంతోష్ జ్యోషి, కార్యవర్గ సభ్యులుగా వెంకట్‌రావు మాలిపటేల్, దినేష్ కుల్‌కర్ణి, హరీష్‌కుల్‌కర్ణి, డిఆర్ విజయ్‌కుమార్, గుండేరావులను ఎన్నుకున్నారు.

## నాగల్‌గిద్ద ఎస్‌ఐగా సిద్దిరాములు

**నాగల్‌గిద్ద, ఆగస్టు 6, ప్రభాతవార్త:** నాగల్‌గిద్ద పోలీసు ఠాణా ఎస్‌ఐగా సిద్ది రాములు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఎస్‌ఐగా సేవలు అందించిన విద్యా చరణ్‌రెడ్డి బదిలీపై నారాయణఖేడ్ పోలీసు ఠాణాకు బదిలీపై వెళ్లడంతో సంగారెడ్డి టౌన్‌లో విధులు నిర్వహిస్తున్న సిద్దిరాములు నాగల్‌గిద్దకు బదిలీ కావడంతో ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.

## అతిధి అధ్యాపకులకు ఆహ్వానం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిధి అధ్యాపకుల పోస్టుల కోరకు దరఖాస్తులకు ఆహ్వానం పలుకుతున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలోని ఒకేషనల్ (షార్ట్‌హాండ్) సబ్జెక్టును బోధించడానికి 2023-24 విద్యాసంవత్సరానికి దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. సంబధిత పిజి సబ్జెక్టులో 50శాతం మార్కులుండాలని, అభ్యర్థులు వారి అర్హత సర్టిఫికెట్‌లతో మెదక్‌లోని నోడల్ అధికారి కార్యాలయంలో 7నుండి 9వతేది వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# పేద బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్సీ సురభివాణిదేవి

**రామచంద్రాపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** పేద బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ సురభి వాణిదేవి పేర్కొన్నారు. రామచంద్రాపురం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సురభి వాణిదేవి మాట్లాడుతూ బ్రాహ్మణులకు ఎలాంటి రిజర్వేషన్లు లేకపోవడంతో అనేక మంది పేదరికంలోనే మగ్గిపోతున్నారని, చిన్నారులు ఉన్నత విద్యకు దూరంగా ఉండాల్సి వస్తోందని విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని బ్రాహ్మణ సంఘం ఘనంగా సత్కరించారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు...**

శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి ఆలయలో ఆదివారం నిర్వహించిన బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. ప్రాశ్చత సాగరికతను పక్కనపెట్టి చిన్నారులు భరటనాట్యం, కూచిపూడి నృత్యాలు ప్రదర్శించగా, మరి కొందరు భగవద్గీత శ్లోకాలు చెప్పి సభికులను అలరింపచేశారు. అంతకు ముందు ఆలయంలో రుద్రాభిషేకం, మహిళలతో సామూహిక లలిత, విష్ణు సహస్రనామ స్రోత్త పారాయడం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి రామచంద్రాపురం, అమీన్‌పూర్, పటాన్‌చెరు మండలం, పట్టణాల నుంచి పెద్ద సంఖ్యలో బ్రాహ్మణులు హాజరయ్యారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్‌రావుదేశ్‌పాండే, బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు రామారావు దేశ్‌పాండే, రామచంద్రా పురం బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చిన్నారులకు జ్ఞాపికలను అందజేస్తున్న దృశ్యం
